సారె

అద్దంపూడి అన్నపూర్ణమ్మగారు

విజయలక్ష్మి చాలా మంచిది. అయితే డాంబికురాలు. ఏప్పుడూ తనమాటేకాని ఇంకెవ్వరి మాటా ముందుంగకూడదని ఆవిడ అభిప్రాయం. ఆవిడకు నగలు యెక్కువగా వున్నవి. మాటలలో చమత్కారం యెక్కువ. పనులుకూడా ఆలాగుననే చేసును. వాళ్ల ఇంట్లో అన్నినగలూ రెండేసిజతలు వున్నాయి. ఒకజత రవలకమ్మలూ, ఒకజత పుష్పరాగముల కమ్మలూనూ, ఒక బంగారపువడ్డాణం, ఒక గిల్టువడ్డాణం, మిగతనగలన్నీ లెఖ్ఖలేనన్ని వున్నాయి. ఏమేమి వెండిసామానులున్నాయో అవన్నీ గిల్టువికూడా వున్నాయి. అయితే భాగ్యవంతులు యేవివేసుకున్నా అవన్నీ యెంతో విలువగలవేకదా? సామాన్యంగా వున్నవాళ్లు యెంత విలువగలవస్తువులు వేసుకున్నా అవి యేగిల్టువో అని సహజంగా అందరూ అనుమానించేవిషయమే. ఆలాటి వారిలో విజయలక్ష్మి ఒకర్తె.

విజయలక్ష్మిఇల్లు ఆవూళ్లో యిళ్లన్నిటిలోనూ పెద్దది. చాలా అందముగాకూడా వుండును. యెప్పుడూ ఒకళ్లో ఇద్దరో చుట్టాలు వస్తూనేవుంటారు. వస్తే రెండు రోజులకుపైన వుండనియ్యదు విజయలక్ష్మి. ఎప్పుడైనా వాళ్లు ఒకదినం యెక్కువగా వున్నట్లయితే, ఆవేళంతా కసురుకొని చిర్రుబుర్రుమని అందరిపైనా కేకలు వేస్తూంటుంది. డబ్బేమో యెక్కువగానే వుంది. ఉంటే యేమిలాభం? ఒకళ్లూ ఇద్దరూ వస్తేనే ఈ పాట్లు. ఇంక పదిమంది బంధువులువస్తే చెప్పనేఅక్కర లేదు. వచ్చినవాళ్లందరినీ డంబంగా మర్యాదలు చేయడం; వాళ్లు వెళ్లగానే వీధి అరుగుమీద కూర్చుని, పక్కయింటి అమ్మన్నా రావే, యెదురింటి రాముడూ రావే, నాలుగోయింటి నాగమ్మా రావే, అని అక్కడ నుంచి పురాణాల్లాగ యేకరువెట్టడం. మరియెందుకో కాదు, గొప్పగా అందరూ చెప్పుకోవాలన్న అభిప్రాయమువల్లనే.

విజయలక్ష్మి భర్తకు సాలుకు అయిదువేలు వస్తాయి. అదీకాక ఆవిడపుట్టింటిలో పసుపుకుంకుమకు యిచ్చినభూమిలో యేడాదికి అయిదువందలు వస్తాయి. అందువల్ల నగలూ, బట్టలూకూడా ఆవూరి అందరికన్నా విజయలక్ష్మికే యెక్కువ. ఏసామాను యెరువుకావాలన్నా విజయలక్ష్మియింటికి వస్తే దొరుకుతుంది. రెండుబండ్లు, నాలుగుకాళ్ల యెడ్లూ, నాలుగుఆవుల పాడీ సిరీ సంపదా కూడాను. ఆవిడకు గొప్పాడంబరం వుండకపోతే మరి యెవ్వరికి వుంటుంది? అయితే ఆవూరు పల్లెటూరు రవడంవల్ల, పెద్దవూళ్లల్లో రాణించేటట్లు రాణించదు.

విజయలక్ష్మికి సావిత్రి ఒకర్తేపిల్ల. తరువాత పిల్లలు లేరు. సావిత్రి మంచి అందమైనది. ఆఅందానికి తగినట్లు చదువూ పాటా కూడాను. సావిత్రి పాడిందంటే యేడిచేపిల్లలు యేడుపుమాని చక్కగా వింటారు. ఆ కోకిలస్వరంతోటి పాడుతూవుంటే యెప్పుడూ చూడనివాళ్లు నిర్ఘాంతపడి వింటారు. సావిత్రికి పన్నెండేండ్లు నిండినతరువాత పక్కన పదిమైళ్లదూరములో వున్న రాయవరంలో ఇచ్చి పెళ్లిచేసినారు. అల్లుడికి మూడువేలు కట్నం, వెండిచెంబులూ, పట్టుతాపితాలూ, ఆడబిడ్డలకు లాంఛనాలూ, వచ్చినవాళ్లందరికీ మంచి బట్టలూ, చీరే సారేలంతా 'ఓహో' అనేటట్లు చేసేరు. వియ్యాలతరపువాళ్లుకూడా చాలా మెచ్చుకున్నారు. మేళాలేమి, తాళాలేమి, పాటలేమి, పద్యాలేమి, హరికథలేమి పెళ్లి అయిదురోజులూ చెప్పతరంకాకుండా చేసినారు.

పెళ్లి అయినప్పటినుంచీ ఆవూరివాళ్లకి విజయలక్ష్మిఅంటే మరింత విశ్వాసం హెచ్చైంది. మొదటనే అమ్మలక్కలంతా విజయలక్ష్మి చెప్పినమాటకు జవదాటరు. ఇప్పుడు ఇంక చెప్పవలెనా? విజయలక్ష్మి అంటేనూ, వారియిల్లంటేనూ, ఆచుట్టుప్రక్క గ్రామా

లన్నింటికీ సాటెంచినట్టు గౌరవం మర్యాదా వచ్చేయి పెళ్లి అయేక.

భీమయ్యగారుకూడా మంచి పెద్దమనిషి; పేరు ప్రతిష్ఠ కలవారు. వారికీ మంచి సిరీ సంపదా కూడాను. ఆయనా మంచి బలుకుబడి కలవారే. రామచంద్రుడు పెద్దవాడు. తరువాత ఇద్దరు పిల్లలు. రామచంద్రుడు బి. యే. చదువుతున్నాడు. తెలివి తేటలలోను, సాంప్రదాయంలోను సావిత్రికి తగిన వరుడే. వారి దాంపత్యం అందరికీ సంతోషమయినదే. కాని, వాళ్లున్నదీ, వీళ్లున్నదీ, పల్లెటూరేగదా? అని అప్పుడప్పుడు అనుకునేది సావిత్రి.

పెళ్లి అయిన యేడాదికంతా సావిత్రి రజస్వలయినది. దానికికూడా వియ్యంకుడితరఫువాళ్లు చాలామంది వచ్చేరు. అదీ చాలావైభవంగానే జరిపింది విజయలక్ష్మి. ఏవో అయిదువందలరూపాయిలు ఖర్చయినాయి. అక్కడనుంచి వీధిఅరుగుపైన కూర్చుని 'పెండ్లికింత అయినది, అల్లుడి కింత ఇచ్చేను, బట్టల కింతా, పాత్రలకింతా, ఇప్పుడింతా, ఇంకా కార్యాని కెంత ఖర్చుచేయవలెనోకదా? రాముడా' అని రోజూ అంటూవుండేది విజయలక్ష్మి.

"అవునమ్మా, కాదూ? మాటలా చెయ్యాలంటేనూ?" అని అంటూవుండేవారు స్నేహితులైన అమ్మన్నావాళ్లూను.

రామచంద్రుడు బి. యే. ప్యాసుఅయినతరువాత కార్యంచేతామని నిశ్చయించి, ముహూర్తంపెట్టి శుభలేఖ వ్రాసినారు భీమయ్యగారు. ఆజాబుచూచి ఆవూరివాళ్లు 'సావిత్రి అత్తవారింటికి పోతుందిగదా' అని విచారించేరు. విజయలక్ష్మికి చెప్పనక్కరలేదుకదా విచారానికి. ఇంక పదిహేనురోజులుండి అనగానే విజయలక్ష్మి పనులుచేయడానికి ఆరంభించింది.

విజయలక్ష్మిచెల్లెలు చాలాదూరంగా వున్నందువల్ల పెళ్లికి రాలేకపోయినది. కార్యానికేనా వద్దామనుకొని యేలాగైతేనేమి వీలుచేసుకొని వచ్చింది కాంతమ్మ. చెల్లెలూ అక్కా యేమేమి చేయవలెనో అని ఒకరోజంతా కూర్చుని ఆలోచన చేసేరు. తుదకు ఒకరకంగా తేలినది ఆలోచన. కార్యం అత్తవారింట్లోనే గనుక వీళ్లకి అట్టే పనిలేదు. అయితే అసలు లేకపోతుందా?

ఇరవైరకాల పలహారాలు చేద్దామనుకున్నారు. స్నేహితురాండ్రను పిలిచి ఒక్కొక్కళ్లను ఒక్కొక్క ఫలహారం చేయమని చెప్పి తనూ కాంతం తీపి పలహారాలు చేసేరు. విధీ విరామం లేకుండా ఐదురోజులు చేసేరు. పలహారాలుచేయడం అయేసరికి మూడురోజులే గడువు వున్నది గనుక ఆరోజుననే బయలుదేరి వెళ్లినారు, విజయలక్ష్మి, చెల్లెలూ, భర్తా, సావిత్రీ, ఇంకా తనకుముఖ్యమైనవాళ్లంతాకూడాను.

వీరందరూ వస్తారని యెదురుచూస్తూవున్న భీమయ్యగారి బంధువులు తగిన మర్యాదలతోటి విడిదింటికి తీసుకువెళ్లి అక్కడ స్థళం అంతా చూపించివెళ్లినారు. వాళ్లుచేసిన మర్యాదలు విజయలక్ష్మి చేసినదానికన్నా పదిరెట్లు యెక్కువగా వున్నది.

విడిదింటికి నాలుగుపక్కలా చెట్లు దట్టముగా వున్నవి. వీధిలో పెద్దపందిర వేసినారు. ఆపందరమీద జాజులూ, సంపెంగలూ, మల్లెలూ ఇంకా రకరకాల పువ్వులు వేసినారు. భీమయ్యగారింటికీ విడిదింటికీ మధ్య పదిళ్లు వున్నాయి. విడిదిల్లే ఆఖరిల్లు. అవతలంతా పొలాలూ, తోటలూ, బురదాను. ఆ ఇల్లు బంగాళా పంపిణీగా వుంది వీరందరూ ఆయింట్లో ప్రవేశించినతోడనే కొంచంసేపటికల్లా పెద్దగాలీ వానా యెడతెరిపి లేకుండావచ్చేయి. కార్యంనాటికి కొంచెం వాన వెలిసింది. కాని చినుకులు పడుతూనేవున్నాయి.

భీమయ్యగారు చేసే మొదటికార్యం యిదే. కాబట్టి చాలా ఆర్భాటంగా చేస్తున్నారు. ఇల్లంతా బంధువులతోటి సందడిగా వున్నది. విడిదింటినుంచి ఈ ఇంటికీ ఈ ఇంటినుంచి ఆఇంటికీ తిరిగేవాళ్లు లెఖ్ఖలేదు. సావిత్రిపాట వినడానికి కొంతమందీ, అక్కడకు వచ్చినవాళ్ల చీరెలు చూడడానికి కొంతమందీ, నగలు చూడడానికి కొందరూ, ఈవిధముగా వానఅనకుండా వెడుతూ వస్తూ వున్నారు.

విజయలక్ష్మి ఇదంతా చూచి బ్రహ్మానందపడింది. డంబం గొప్పా హెచ్చిపోయి అతిగాంభీర్యంగా మాటలాడ్డం మొదలెట్టింది. వీళ్లు చేసేయత్నానికీ, మన కున్న మర్యాదకూ, ఈ ఫలహారాలు చాల వనుకొని, కాంతమ్మను పిలిచి యేమిచేద్దామని ఆలోచనతో ఫల హారాలు పెట్టిన గదివద్దకు వెళ్లినారు.

"అక్కా నాకో ఆలోచన తోస్తూందే, అలా చేద్దామా?" అంది కాంతమ్మ మెల్లిగా.

"చెప్పు, త్వరగా, రాత్రి మనం అన్నీ పట్టు కెళ్లాలా వద్దా? ఇప్పుడే సర్ది పెట్టితేకదా బాగుంటుంది. మళ్లీ అందరూ వస్తారు. తరువాత తీరుబడి వుండదు" అంది విజయలక్ష్మి.

"పెద్దబుట్టలు తెప్పించి అంగులో అడుగుని అంతా పాతబట్టలూ, కాగితాలూ పెట్టి, పైన ఫలహా రాలు పెడదాం. బట్టలన్నీ నొక్కి పెట్టి పైన ఆకులేస్తే తెలియకుండా వుంటుంది. యేమంటావు?" అంది కాంతమ్మ.

"అవునే, మంచి ఆలోచనే తోచింది నీకు; అలాగే చేద్దాం, అప్పుడు బుట్టనిండా ఫలహారాలు వున్నట్టు కనబడుతాయి" అనిచెప్పి బజారుకుపంపించి, ఇరవై పెద్దబుట్టలు తెప్పించింది. అవి తేగానే కాంతమ్మను రహస్యంగా పిలిచి అక్కా చెల్లెలూ ఇద్దరూ ఫలహారపుగది లోపలకు వెళ్లి, ఒక్కొక్క బుట్టలోనూ మూడువంతుల కాగితాలూ, బట్టలూ కుక్కి, అన్నిబుట్టలూ తయారుచేసినారు. వీళ్లిక్కడ వుండగానే, "వియ్యపురా లెక్కడా? భోజనాలకు వేళ అయిందే, ఇంకా రాలేదేమి?" అని వచ్చి వెతుకుతు న్నారు. ఆమాటలు వినపడగానే అవస రంగా తలుపులుమూసి బయటకు వచ్చేరు ఇద్దరూను. వీరు వచ్చినతోడనే అందరూ కలిసి భోజనానికి వెళ్లేరు.

రాత్రి తొమ్మిదిగంటలకు ముహూర్తం గనుక మూడుగంటలనుంచీ, సింగారించుకొనేవాళ్లూ, జడలేసు కొనేవాళ్లూ, ఈవిధంగా హడావిడిగా వున్నా రందరూను. బాజాభజంత్రీలు వచ్చికూర్చున్నారు. ఇల్లంతా కలకల్లాడుతూంది. సాయంత్రం యేడుగంటలకి పీటల మీద కూర్చోవాలని బ్రాహ్మలు తొందర చేస్తూ వున్నారు. కాబట్టి సావిత్రిని అలంకారంచేసి తీసుకు వచ్చింది కాంతమ్మ. ఆతరువాత రామచంద్రుడూ సావిత్రీ పీటలమీద కూర్చున్నారు.

అప్పుడు విజయలక్ష్మి, "ప్రొద్దు అయిపోయింది. పీటలమీదకూడా కూర్చున్నారు. ఇంకా మనం ఫలహా రాలు సర్దలేదే" అని అవసరంగా వెళ్లి తలుపుతెరిచి తనుచేసి తయారుగావుంచిన రకరకాల ఫలహారాలన్నీ ఒక్కొక్కబుట్టలోనూ సర్దుకొని బ్రాహ్మలని పిలిచి కావిళ్లేయించుకుని బయలుదేరింది యెనిమిదిఅయేసరికి.

సావిడిఅంతా బ్రాహ్మలతోటీ, ముత్తైదువల తోటీ, కిటకిటలాడుతూ నిండివుంది. అప్పుడు వయ్యా రంగా నడుస్తూ కావిళ్లుతీసుకొనివచ్చింది విజయలక్ష్మి. ఈవిడను చూసినతోడనే అందరూ కొంచెం తోవచేసి నారు. వరుసవరుసగా అన్నిబుట్టలూ తెచ్చి మధ్యలో

అప్పుడు వయ్యారంగా నడుస్తూ కావిళ్లు తీసుకొనీ వచ్చింది విజయలక్ష్మి.

వుంచినారు వంటబ్రాహ్మలు. ఇవన్నీచూచి అమ్మలక్కలంతా ఆశ్చర్యపడి, "చూసేవా జగ్గమ్మత్తా, యేలా తెచ్చేరోనూ? చేస్తే ఈలాకాక్కదా చేయాలి? నరసమ్మగారింట్లో మొన్న చేసేరే; యేం బాగుందీ? ఎంత పెద్దబుట్టలో ఇవన్నీ చేయడానికి యెన్ని రోజులు పట్టిందో?" అంది కామమ్మ.

"వీళ్లకేమీ భాగ్యమంతులు. నరసమ్మకీ వీళ్లకీ సాటితెస్తావూ? వాళ్లకేముంది పాపం! జీతాలిచ్చి చేయించివుంటారు. లేకపోతే ఈవియ్యపురాలా పొయ్యి దగ్గరకెళ్లి కష్టపడింది? అంతకీ ఆధారమయింది యేమిటో తెలుసా? డబ్బే! అదివుంటేసరి, కొండమీది కోతైనా దిగివస్తుందంటారు?" అంది జగ్గమ్మ.

ఈలా ఒదరూ పరిపరివిధాల అనుకుంటున్నారు, బ్రాహ్మలు మంత్రాలు చదువుతున్నారు. పేరంటాండ్రందరూ కూచున్నారు. బుట్టలన్నీ కళ్లుకుట్టుతూన్నట్టు మధ్యగా పెట్టివున్నాయి. పిల్లలూ పెద్దలూ అందరూ, బుట్టలకేసే రెప్పవాల్చకుండా చూస్తున్నారు.

ఆసమయంలో బ్రాహ్మడు, "మేళం వాయించండి, మేళం వాయించండి," అని కేకలువేస్తున్నాడు. ఆతక్షణం మేళం సన్నాయీ వాయించడం మొదలెట్టేరు. అప్పుడు చక్కిలాలబుట్టలో పైనవున్న చక్కిలాలు కదిలేయి. ఇంకా కొంచెంసే పయేసరికి బుట్టలో వున్న చక్కిలా లన్నీ కిందపడుతూవున్నాయి. అక్కడ వున్నవాళ్లంతా "ఇదేమిది? ఈలా కదుబుతున్నాయి." అనుకుంటున్నారు. మేళం సన్నాయీ గింగురుమని చెవులు ఘుల్లెత్తేలాగ వాయిస్తున్నారు. ఒకరిమాట ఒకరికి వినపడ్డంలేదు. ఆసమయంలో చక్కిలాల బుట్టలో నుంచి, "బుస్సు, బుస్సు" మని చప్పుడుతోటి పెద్ద రెండుబారల పామొకటి బట్ట ఈడ్చుకుంటూవచ్చింది.

దాన్ని చూడడంతోటే అంతా చెల్లాచెదరై మూలకొకళ్లు పరుగులెత్తేరు. బ్రాహ్మలంతాకూడా మంత్రాలుమానేసి పారిపోయేరు. పీటలమీద కూర్చున్న వాళ్లిద్దరూకూడా బిక్కమొఖాలేసుకొని వాళ్లోపక్క



బుస్సు బుస్సు మని పామొకటి......వచ్చింది.

పోయేరు. మేళం వాయిస్తూనే వున్నారు. వాళ్లిదంతా చూసి వాయించడం మానేసి, "ఏమి, ఏమి,?" అని వాళ్లోపక్క కేకలేస్తున్నారు. మంచికాలంవల్ల ఆ

నాలుగైదుబుట్టలు......బట్టలుమాత్రం వున్నాయి

పాము వీధికేసి పారిపోయి యేమూలనో మరుగుగా దూరింది.

అరగంట అయేసరికి అందరూ సద్దణిగి ప్రాణా లు పిడికిట్లో పెట్టుకొని హాల్లోకివచ్చి చూస్తున్నారు. అప్పుడు భీమయ్యగారి తమ్ముడు బుట్టదగ్గరకు వచ్చి చూస్తే ఒకగుడ్డ వేలాడుతూవుంది. "ఇంకా యేమైనా వుందేమో?" అని కర్రపెట్టి మెల్లిగా లాగడం మొదలు పెట్టినాడు. లాగ్గా......లాగ్గా......బట్టలు వస్తూనే వున్నాయి. ఆయనకు ఆశ్చర్యంతోచి, "అన్నింటి లోనూ ఈలాగే వున్నాయికాబోలు," అని నాలుగైదు బుట్టలు కర్రతోటి లాగిచూస్తే, పాము లేమీ లేవు, కాని పెద్ద చాకలివాడిమూటంత బట్టలుమాత్రం వున్నాయి. అక్కడ అందరూ యెలావున్నవారు ఆలాగుననే వుండిపోయినారు. అప్పుడు విజయలక్ష్మి యేవిధంగా వుండునో పాఠకులకే విశదము.

వి శ్వం భ ర

కుందుర్తి నరసింహరావు గారు

గ గ న వా ణి

ఈ నవమల్లికాకుసుమమే, వనవాటిక, నిండుప్రొద్దుల్గ
జానకి కంటికోనల విషాదరసామృత చిత్రబిందువుల్
తెనెల సోనలోఁ గలిపి తేర్చినదా ?—మృగజాతియే గదా
కానల దిక్కులేని కసిగందుల నోమిన దిన్నినాళ్లకున్ !

ఈ లలితాంగిదృక్కు లొలికించెడు వెచ్చనిజాలివానల్గ
రాలినవేమిరా, కుసుమరాజ్ఞి కనుంగవ నశ్రుబిందువుల్ !
ప్రేలి, నభోవిభూతి కురిపించెడు పుష్పాడిజాలు మంచులో
సోలఁడు, మోముచాల్చఁడిది చోద్యమురా: పతి కొండరాయిరా ?

సీ త

తల్లీ! చీఱచెఱంగు నామెడకు రాదా ? చిన్నదైపోయె; మే
నెల్లన్ శుష్కము, పంజరప్రతిమ లేవే! యిన్నినాళ్లుండియున్,
కళ్లోకాళ్లో రవంతలోపడక నీకై వేచియేయుండియున్
వల్లీరజ్జు విషప్రయోగముల జీవా లూడ్చుకోనైతినే!

ఇతఁడు మహానుభావుఁడుసుమీ! నరలోక మొకేరవాన నా
గతికయి తల్లడిల్లు టెఱుఁగం దలపెట్టఁడు, మిన్నువాఁకలో